సాక్షి ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 16 । జూలై । 2023



తిరుపతమ్మ ఆలయానికి విరాళం

పెనుగంచిప్రోలు: స్థానిక తిరుపతమ్మ ఆలయానికి శనివారం తెనాలికి చెందిన సూర్యదేవర బాలకృష్ణ, స్వరూపారాణి దంపతులు రూ.1,01,116 విరాళం అందజేశారు.



వేగవంతం చేయాలి

గన్నవరం: ఎయిర్‌పోర్టులో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపీ బాలశౌరి అన్నారు. సలహా కమిటీ సమావేశం శనివారం జరిగింది.

సద్వినియోగం చేసుకోండి



విజయవాడ స్పోర్ట్స్: మొబైల్ పోగొట్టుకున్న వారు చాట్‌బాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీపీ అజిత సూచించారు. చాట్ బాట్‌లో ఫిర్యాదు చేసిన వారికి శనివారం రూ. 50 లక్షల విలువైన 300 ఫోన్లను అందజేశారు.

న్యూస్‌రీల్

దాసాంజనేయుడి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



మధురానగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ నగరంలోని మాచవరం దాసాంజనేయ స్వామి వారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి వెంకట రమణ దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి నాగినేని భవాని, ధర్మకర్తల మండలి చైర్మన్ కనపర్తి కొండ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు సుబ్బయ్య ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ముస్తాబాద పీహెచ్‌సీ సందర్శన



గన్నవరంరూరల్: ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నట్లు ఏపీ స్టేట్ హెల్త్ డైరెక్టర్ వి.రామిరెడ్డి చెప్పారు. మండలంలోని ముస్తాబాద పీహెచ్‌సీని శనివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సీలో ఉద్యోగుల రిజిస్టర్‌లు పరిశీలించి, ప్రతి రోజు ఓపీ, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సేవలను సమీక్ష చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ కె.ఆనందబాబు పీహెచ్‌సీలో అమలు చేస్తున్న ప్రజారోగ్య రక్షణ చర్యలు వివరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. డాక్టర్ శివ ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి స్థానికంగా అందిస్తున్న సేవలు వివరించారు. పీహెచ్‌సీకి వచ్చిన పలువురు రోగుల బీపీ, సుగర్‌లను రామిరెడ్డి పరీక్షించారు. వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఏ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు



గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులో రెండు రోజులుగా నిర్వహించిన జాతీయ సీఆర్ఎస్ఈ(ఫ్రైట్స్)ల సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కేఎస్ జైన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వివిధ రకాల వ్యాగన్‌ల మరమ్మతులు, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్‌లో అందుబాటులోకి రానున్న టెక్నాలజీపై కూలంకషంగా చర్చించారు. రైల్వే వ్యాగన్‌ల నాణ్యత, భద్రతపై విజయవాడ డివిజన్ అధికారులకు వివరించారు. వ్యాగన్ వర్క్‌షాపులో జాతీయ సెమినార్ నిర్వహించడంపై చీఫ్ వర్క్ మేనేజర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. వివిధ రైల్వే జోన్‌ల ఇంజినీర్లు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 518.30 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎడమ కాలువకి 4,547 ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 809.10 అడుగుల వద్ద ఉంది.

నకిలీలలపై విజి'లెన్స్'

- తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రైల్వే కొలువు
- రైల్వే కార్మిక సంఘాల నాయకుల అంతర్గత పోరుతో వెలుగులోకి వ్యవహారం
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇరు సంఘాల ప్రతినిధులు
- చురుగ్గా సాగుతున్న విజిలెన్స్ విచారణ
- విజయవాడ రైల్వే డివిజన్‌లో గందరగోళం



సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ రైల్వే డివిజన్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న విజిలెన్స్ విచారణ అక్రమార్కుల గుండెల్లో గుబులు రేపుతోంది. నకిలీ జనన ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలతో వక్రమార్గంలో కొలువుదీరిన వ్యక్తులకు విజి'లెన్స్' కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి 20 ఏళ్లకు పైబడి శాఖలో సర్వీసు కొనసాగించిన వ్యక్తుల బండారం బహిర్గతం చేసేందుకు విజిలెన్స్ అధికారులు వేగంగా అడుగులేస్తున్నారు. 2000 సంవత్సరానికి పూర్వం ఎంతో మంది వ్యక్తులు నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి విజయవాడ రైల్వే డివిజన్‌లో ఉద్యోగం పొందినట్లు రైల్వే అధికారులకు ఫిర్యాదులందాయి. ఉద్యోగంలో చేరేందుకు అప్పట్లో శాఖాపరమైన విచారణ లేదు. దీన్ని ఆసరాగా చేసుకొన్న కొందరు వ్యక్తులు నకిలీ జనన ధ్రువీకరణ, విద్యార్హత పత్రాలు సమర్పించి ఉద్యోగంలో చేరారు.

అంతర్గత పోరుతో వెలుగులోకి..

రైల్వే సంఘ్, మజ్దూర్ యూనియన్ నాయకుల అంతర్గత పోరుతో నకిలీ విషయం వెలుగు చూసింది. శాఖలో ఆధిపత్యం కోసం ఇరు సంఘాల నాయకులు ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలు కొందరు ఉద్యోగుల వద్దకు చేరాయి. ఈ విషయం కాస్త రైల్వే ఉన్నతాధికారులకు చేరడం, ఇద్దరి వ్యవహారంపై కొందరు బయట వ్యక్తులు రాసిన ఆకాశ రామన్న ఉత్తరాలు డివిజన్ ఉన్నతాధికారుల వద్దకు చేరాయి. వీటిపై డివిజన్ అధికారులు తొలుత శాఖాపరమైన విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఈ విచారణలో ఎలాంటి అక్రమాలు బయటపడక పోవడంతో విజిలెన్స్ అధికారులను రంగంలోకి దింపారు.

అన్ని కోణాల్లోనూ విచారణ..

రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్‌లో ముఖ్యనేతగా సుదీర్ఘకాలం పని చేసిన ఓ వ్యక్తి ఈ ఆరోపణలు ఎదుర్కొన్నారు. విజయవాడ డివిజన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సర్వీసు రికార్డులు మాయం చేసి వాటి స్థానంలో నకిలీ జనన ధ్రువీకరణ పత్రం చేర్చారని కొందరు ఫిర్యాదులు చేశారు. 1990లో ఉద్యోగంలో చేరినపుడు తాను 1963 ఏప్రిల్ 12వ తేదీన జన్మించినట్లు ధ్రువీకరణపత్రం రైల్వే శాఖకు సమర్పించారు. రికార్డుల మాయమైన అనంతరం తాను 1971 ఏప్రిల్ 12వ తేదీన జన్మించినట్లు రైల్వే శాఖకు ధ్రువీకరణ పత్రం సమర్పించారు. ముందుగా ఉన్న పుట్టిన తేదీ ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. రెండో పుట్టిన తేదీ ప్రకారం మరో ఎనిమిదేళ్లు ఆయనకు సర్వీసు ఉంటుంది. ఉద్యోగ విరమణ చేయాల్సిన నాటికి కొద్ది నెలల ముందే సర్వీసులు రికార్డులు మాయం కావడంతో అనుమానం వచ్చిన అధికారులు ఆరా తీశారు. దీనిపైనా విజిలెన్స్ విచారణ నిర్వహించింది. విజిలెన్స్ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఆ వ్యక్తి రైల్వే అధికారులు రిటైర్మెంట్ ఇచ్చేశారు. దీనిపై ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

ఇదే తరహాలోనే సంఘ్ యూనియన్‌కి చెందిన ఓ కీలకనేత కూడా నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2021లోనే ఈయనపై రైల్వే అధికారులకు ఫిర్యాదులందాయి. అప్పట్లో రైల్వే అధికారులు విచారణ చేపట్టారు. అనంతరం విచారణను విజిలెన్స్‌కు అప్పగించారు. ఆయన ఉద్యోగంలో చేరినపుడు తాను 1979లో జన్మించినట్లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను ఆ శాఖ అధికారులకు అందజేశారు. అప్పట్లో తాను ఢిల్లీ ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి పూర్తి చేసిన సర్టిఫికెట్‌లను సమర్పించారు. అయితే ఆయన రైల్వే స్కూల్‌లో పదో తరగతి చదివారని, స్కూల్ రికార్డ్స్‌లో 1972లో జన్మించినట్లు ఉందని అధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపైనా క్షేత్ర స్థాయిలో విజిలెన్స్ అధికారులు విచారణ నిర్వహిస్తున్నారు. ఇటీవలే రైల్వే స్కూల్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. అక్కడ లభించిన ఆధారాలపై డీఈవో రేణుక నుంచి జెన్యూనిటీ సర్టిఫికెట్‌ను విజిలెన్స్ అధికారులు తీసుకున్నారు. అదేవిధంగా ఆయన చదివిన ఇతర విద్యా సంస్థల్లోనూ అధికారుల విచారణ కొనసాగుతోంది. విజిలెన్స్ తుది నివేదిక ఆధారంగా ఆయనపై చర్యలు తీసుకునేందుకు రైల్వే అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఆస్పత్రిలోనూ అక్రమాలే..!

కొందరు అక్రమార్కులు నకిలీ మరకలను రైల్వే ఆస్పత్రికీ అంటించారు. రైల్వే సాంకేతిక విభాగాలకు చెందిన కొందరు ఉద్యోగులు లైట్ జాబ్ కోసం ఆస్పత్రిలో ఫిట్‌నెస్ చేయించుకున్నారు. వైకల్యం లేక పోయినా.. ఉన్నట్లు సర్టిఫికెట్‌లు తీసుకుని నాన్ టెక్నికల్ పోస్టుల్లో లైట్ జాబ్‌కు మారినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై అందిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ విచారణ జరుగుతోంది. సర్టిఫికెట్‌ల మంజూరులో కొందరు బయట వ్యక్తులు దళారులుగా వ్యవహరించినట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ సర్టిఫికెట్‌లు పొందిన వ్యక్తులు దళారులకు రూ. లక్షల్లో ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. దీనిపైనా విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ నకిలీ వ్యవహారాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న మాట వాస్తవమేనని రైల్వే అధికారులు సైతం ధ్రువీకరించారు.

ముతవల్లీల సమస్యలు పరిష్కరించాలి

ముతవల్లీల మేనేజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షకీల్ షఫీ

భవానీపురం(విజయవాడపశ్చిమ): వక్ఫ్ చట్టాల ప్రకారం ముతవల్లీల సమస్యలను పరిష్కరించాలని ముతవల్లీల మేనేజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎం షకీల్ షఫీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ భవానీపురంలోని హరిత బరంపార్క్‌లోగల కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం రాష్ట్రంలోని ముతవల్లి మేనేజింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డ్‌లో రాజకీయ ప్రమేయం పెరిగి కొందరు వ్యక్తులు అధికారులను తప్పుదారి పట్టిస్తుండటంతో ముతవల్లీలు పలు సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ముతవల్లీలను కూడా ఖాజీల తరహాలోనే పదేళ్లకు నియమించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 280 మంది ముతవల్లీలు దర్గాలు, ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయంలో 7 శాతం రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌కు చెల్లిస్తారని, అయినా సరైన గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్‌బోర్డ్‌ను వ్యాపార దృక్పథంతో కాకుండా ముస్లిం మైనార్టీలకు మేలు చేసే సేవా సంస్థగా నడపాలని అన్నారు. సమావేశంలో తాజ్ బాబా, హరున్ బాషా, ఉబ్బేదుల్లా, మీర్జా జబ్బార్ అలీ బేగ్, షాహి బాబా, జియాఉద్దీన్, షఫీ, యూసుఫ్ తదితర ముతవల్లీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షకీల్ షఫీ

చైర్‌పర్సన్ నాగకుమారి బాధ్యతల స్వీకారం

పెడన: పెడన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కటకం నాగకుమారి శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బళ్ల జ్యోత్స్నరాణి, బళ్ల గంగయ్య దంపతులు, వైస్ చైర్మన్ ఎండీ ఖాజా, మున్సిపల్ కమిషనర్ బి. మహేంద్ర, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది నాగకుమారి తదితరులు కటకం ప్రసాద్ దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ అశోక్ బాధ్యతల స్వీకారం

మోపిదేవి: మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఈఓపీఆర్డీగా బి. అశోక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఈఓపీఆర్డీ అరుణకుమారి డీపీఆర్సీ జిల్లా కో-ఆర్డినేటర్‌గా బదిలీ అయ్యారు. చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీగా పనిచేస్తున్న అశోక్‌ను మోపిదేవికి ఇన్‌చార్జిగా నియమించారు.



మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగకుమారి

నిబంధనలకనుగుణంగా విధుల నిర్వహణ

పటమట(విజయవాడతూర్పు): వైద్య, ఆరోగ్య సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని అన్నారు. ఆమె శనివారం వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిడమానూరు - 2 హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె నిడమానూరు-1లో నిర్వహిస్తున్న చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లపూడి-5 హెల్త్ క్లినిక్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు బజార్లలో సబ్సిడీపై బియ్యం

ప్రత్యేక కౌంటర్ ప్రారంభించిన కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక(విజయవాడతూర్పు): నిత్యావసర వస్తువుల ధరలను సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా రైతుబజార్‌లో ప్రత్యేక బియ్యం విక్రయాల కౌంటర్లను ఏర్పాటు చేశామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శనివారం కృష్ణలంక రైతు బజార్‌లో బియ్యం అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను జేసీ డాక్టర్ పి.సంపత్ కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలలుగా బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలపై అధిక ధరల భారం తగ్గించేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ముఖ్యంగా బహిరంగ మార్కెట్లలో పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని బియ్యాన్ని ప్రజలకు తక్కువ ధరలలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. దీనిలో భాగంగా నగరంలోని 7 రైతు బజార్లలో సాధారణ, బీపీటీ, సూపర్‌ఫైన్, సోనామసూరి, స్వర్ణ రకాల బియ్యం అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ద్వారా బియ్యాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయిస్తున్నామన్నారు. కుటుంబానికి 10 కేజీల చొప్పున విక్రయాలు చేస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



బియ్యం విక్రయాల కౌంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

శానిటేషన్ పరిశీలన..

రైతుబజార్‌లో అమ్మకందారులు, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పురుషులకు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉండాలని, విభిన్న ప్రతిభావంతులకు ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో మోహన్‌బాబు, మార్కెటింగ్ ఏడీ మంగమ్మ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి నాయుడు, సివిల్ సప్లయీస్ డీఎం వెంకటేశ్వర్లు, ఏఎస్‌వో ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

త్వరలో కందిపప్పు, నూనె కూడా..

బహిరంగ మార్కెట్లలో రూ.100 ఉన్న టమాటాలను సబ్సిడీపై రైతు బజార్లలో రూ.50లకే విక్రయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. త్వరలో కందిపప్పు, ఆయిల్ వంటి నిత్యావసర వస్తువులను కూడా తక్కువ ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సహకారంతో బియ్యం అమ్మకాలను ప్రారంభించామన్నారు. వ్యాపారస్తులు కృత్రిమ కొరతను సృష్టించి నిత్యావసరాల ధరలు పెంచకుండా పౌరసరఫరాల శాఖతో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. వ్యాపారస్తులు తమ వద్ద ఉన్న సరుకు నిల్వలను ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు.

అలంకరణ అదరహో



నందిగామ మండలంలోని ఐతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సంప్రదాయ వస్త్రాలంకరణపై పోటీలు నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పెళ్లికూతురుల అలంకరణ అనే అంశంపై పోటీలు జరిగాయి. పాఠశాలలోని విద్యార్థినులు ఎంతో ఆసక్తిగా పాల్గొని వివిధ రాష్ట్రాలలో పెళ్లి సమయంలో ధరించే వస్త్రాలతో ర్యాంప్ వాక్ చేశారు.

– నందిగామ

పోలింగ్ శాతం పెరగాలి

- సంపూర్ణ ఓటర్ల జాబితాతో ఇది సాధ్యం
- 21 నుంచి ఆగస్టు 21 వరకు డోర్ టు డోర్ వెరిఫికేషన్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): బూత్ స్థాయి అధికారులు నిబద్ధత, చిత్తశుద్ధితో పని చేస్తే, ఎటువంటి తప్పులు లేకుండా పరిపూర్ణమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు ఆస్కారం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా తూర్పు, సెంట్రల్, పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనపై ఆయన బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ నెల 20వ తేదీ నాటికి బీఎల్‌ఓలకు శిక్షణ పూర్తవుతుందని, 21 నుంచి ఆగస్టు 21 వరకు నెల రోజులపాటు నగరంలోని మూడు నియోజకవర్గాలలో బీఎల్‌ఓలు ఓటర్ల జాబితాపై డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కు సిద్ధం కావాలన్నారు. రోజువారీ షెడ్యూల్‌కు సంబంధించిన కాపీని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్‌ఏలు)కు అందజేసి సమన్వయం చేసుకోవాలని చెప్పారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి ఢిల్లీరావు, చిత్రంలో జేసీ సంపత్‌కుమార్ తదితరులు

టర్నవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్‌తో..

బీఎల్‌ఓలు తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో రోజుకి 8 నుంచి 10 కుటుంబాలను పరిశీలించి ప్రతి గురువారం నివేదిక సమర్పించాలని ఎన్నికల అధికారి ఢిల్లీరావు అన్నారు. తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాలలో గత ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ జరిగిందని, దీనిని అధిగమించేందుకు పక్కా ఓటర్ల జాబితాను బీఎల్‌ఓలు రూపొందించాలన్నారు. భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా టర్నవుట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ (టీఐపీ)తో నూరు శాతం పోలింగ్‌కు చర్యలు తీసుకుంటుందన్నారు.

100 ఏళ్లు దాటిన ఓటర్లపై..

అర్బన్ ప్రాంతాల్లో ఒకే డోర్ నంబర్‌తో ఉండే అపార్ట్‌మెంట్స్‌లోని ఓటర్లపై ప్రత్యేక దృష్టిపెట్టి డోర్, ఫ్లోర్, ఫ్లాట్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జాబితాలో నమోదయిన 100 ఏళ్లు దాటిన ఓటర్లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అవసరమైతే ఫారం 8 ద్వారా వయసుకు సంబంధించిన సమస్యలు సరిచేసుకోవాలన్నారు. ఎపిక్ కార్డ్‌లో ఫొటో, పేరు, చిరునామా, స్త్రీ, పురుష వివరాలను సరిచూడాలన్నారు. కుటుంబంలోని సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూసుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారులు నిర్వహించే డోర్ టు డోర్ ఓటర్ల జాబితాను 5 శాతం సూపర్‌వైజర్లు, ఒక శాతం ఏఈఆర్‌ఓలు, 10 శాతం ఐఆర్‌ఓలు క్రాస్ చెక్ చేస్తారని, పరిశీలనలో తప్పులను గుర్తిస్తే సంబంధిత బీఎల్‌ఓలపై ఎన్నికల నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీఎల్‌ఓలకు అవగాహన..

బూత్ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు, ఓటు చేర్పు, తొలగింపు, సవరణ తదితర ప్రక్రియలకు వినియోగించాల్సిన ఫారాలపై డీఆర్‌ఓ మోహన్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్, నగరంలోని మూడు నియోజకవర్గాల ఈఆర్‌ఓలు సబ్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ జె. ఉదయభాస్కరరావు బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు.

పూజల పేరుతో బంగారు గొలుసు చోరీ


అనుమానిత వ్యక్తి

నందిగామ: పూజల పేరుతో వృద్ధురాలికి మాయమాటలు చెప్పి బంగారు గొలుసు చోరీకి పాల్పడ్డ ఘటన శనివారం నందిగామ పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్ఐ పండు దొర తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారు అనాసాగరం గ్రామంలో 65 వ నంబర్ జాతీయ రహదారి పక్కనే ఓ చిల్లర దుకాణం ఉంది. ఉదయం 10 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి దుకాణానికి వచ్చి సిగరెట్ అడిగాడు. ఆ సమయంలో దుకాణంలో ఉన్న వృద్ధురాలు సిగరెట్ ఇచ్చింది. ఆ తర్వాత షాపు బాగా సాగుతోందా.. మాది కూడా చిల్లర దుకాణమే...అంటూ మాటలు కలిపాడు. కొంతసేపు మాట్లాడిన తర్వాత మా షాపు సాగకపోతే మేము పూజలు చేయించాము, ఆ తరువాత బాగా సాగుతుందంటూ నమ్మబలికాడు. ఆ పూజ నాకు కూడా తెలుసంటూ వృద్ధురాలిని మాటల్లో పెట్టి ఆమె మెడలోని గొలుసును అప్పటికే ఒక పేపర్‌లో వేసుకున్న కుంకుమలో వేయించాడు. ఆ గొలుసును కౌంటర్‌లో పెట్టాడు. ఆ తరువాత పక్కనే ఉన్న చాక్లెట్ బాక్స్ తీసి చాక్లెట్లను కౌంటర్‌లో కుంకుమలో ఉన్న గొలుసుపై పోశాడు. ఆ తరువాత వృద్ధురాలిని కాళ్లు కడుక్కు రమ్మని పంపాడు. ఆమె వెళ్లగానే గొలుసుతో ఉడాయించాడు. ఆ తర్వాత గమనించిన వృద్ధురాలు గొలుసు చోరీకి గురైందని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన గొలుసు 30 గ్రాములు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నామ

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు


కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని, సింగిల్ విండో విధానంలో వారికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ గూగుల్ కాన్ఫరెన్స్ శనివారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ఆర్థిక ప్రగతి మెరుగుపడుతుందన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పరిశ్రమల స్థాపనకు సంబంధిత శాఖలు అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వారికి అందించే ప్రోత్సాహకాలు, రాయితీలపై అవగాహన కల్పించాలని సూచించారు. స్టాండప్ ఇండియా పథకంలో విరివిగా రుణాలను మంజూరు చేయాలన్నారు. కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో సెంటినీ బయో స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మున్నేరు నది నుంచి పైపు లైన్ ఏర్పాటుకు, జి.కొండూరు మండలంలో మినీ లెదర్ పార్క్ కోసం భూ కేటాయింపులపై కాన్ఫరెన్స్‌లో చర్చించి అనమతులు మంజూరు చేశారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

వైఎస్సార్ జగనన్న బడుగు వికాస పథకంలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కేటగిరిలో 19 యూనిట్లకు రూ.1.32 కోట్లు, జనరల్ కేటగిరిలో ఒక యూనిట్ స్థాపనకు రూ.20 లక్షల పెట్టుబడి రాయితీ అందించామన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2010–15, 2015–20 ఆర్థిక సంవత్సరాల్లో పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ రీయింబర్స్‌మెంట్, పవర్ టారిఫ్, సేల్స్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ ఎస్సీ, ఎస్టీ కేటగిరిలో 25 యూనిట్లకు రూ.1.43 కోట్లు, జనరల్ కేటగిరిలో రూ.72 లక్షల ప్రోత్సాహకాలు మంజూరు చేశారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎల్డీఎం కె.ప్రియాంక, శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు


బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, ఏపీడీడీసీటీ ఎండీ అహ్మద్ బాబు

విజయవాడ స్పోర్ట్స్: ప్రత్యేక ప్రణాళికతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. బొడ్డపాటి సాయిలక్ష్మి మెమోరియల్ కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు విజయవాడలోని డీఆర్ఆర్ ఇండోర్ స్టేడియంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఏపీడీడీసీటీ ఎండీ అహ్మద్ బాబుతో కలిసి ఎమ్మెల్యే విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడాకారులకు సూచించారు. విజయవాడ క్రీడా రాజధాగా కీర్తికెక్కిందని, నగరానికి చెందిన ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ క్రీడల్లో రాణించారన్నారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే ఇటీవలే సీఎం కప్ పోటీలను నిర్వహించామని చెప్పారు. అదేవిధంగా అక్టోబర్ నెలలో జరిగే ఆడుదాం.. ఆంధ్రా పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పోటీలు గ్రామీణ, వార్డు స్థాయి నుంచే ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకమ్మ, కార్యదర్శి పరసా శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

పోలీస్ కమిషనర్ టి.కె.రాణా


డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కల్యాణికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ రాణా, కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా

విజయవాడ స్పోర్ట్స్: గంజాయి, ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె.రాణా హెచ్చరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్–1985పై పోలీసు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో శనివారం నిర్వహించారు. కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువాతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ రాణా మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు రవాణా చేసే వారిని అరెస్ట్ చేసి వారికి త్వరితగతిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలైన మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి వారిలో మార్పు తీసుకురావాలన్నారు. ప్రధానంగా ఎన్‌డీపీఎస్ యాక్ట్‌పై ప్రతి పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టాలపై అవగాహన ఉంటేనే నేరస్తులకు సరైన శిక్ష పడుతుందన్నారు. అనంతరం డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ డాక్టర్ జి.కల్యాణి ఎన్‌డీపీఎస్ చట్టంపై అవగాహన కల్పించారు. సెర్చింగ్, నేరస్తులను అదుపులోకి తీసుకోవడం, రిమాండ్‌కు తరలించడం, మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, జైలు శిక్షలు, పట్టుబడిన వాహనాల వేలంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసు అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో అడ్మిన్ డీసీపీ మోకా సత్తిబాబు, వి.అజిత, ఏడీసీపీ వెంకటరత్నం పాల్గొన్నారు.

అమ్రిత సాయి ఇంజినీరింగ్ కాలేజీలో క్యాంపస్ సెలక్షన్స్


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

కంచికచర్ల: బెంగళూరుకు చెందిన వీబీఎస్ ఇన్ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ శనివారం తమ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పరిటాల అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ అండ్ కార్యదర్శి కె.రామ్మోహనరావు తెలిపారు. బీటెక్, ఎంసీఏ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూలను ఆ కంపెనీ ప్రతినిధులు నిర్వహించారన్నారు. ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఏడుగురిని సైబర్ సెక్యూరిటీ ట్రైనీ ఇంజినీర్లుగా ఎంపిక చేశారని చెప్పారు. వారికి వార్షిక ఆదాయం రూ.12 లక్షలు ఇస్తారన్నారు. అనంతరం ఏడుగురికి నియామక పత్రాలు అందజేశారు. విద్యార్థులను కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, ప్లేస్‌మెంట్ కో ఆర్డినేటర్ బి.రామారావు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

పాడి రైతుల అభివృద్ధికి తానా సహకరించాలి


ప్రవాసాంధ్రులు, తానా ప్రతినిధులతో చైర్మన్ చలసాని ఆంజనేయులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని గ్రామాల్లో పాడి రైతుల అభివృద్ధికి తానా తన వంతు సహాయ సహకారాలు అందించాలని చైర్మన్ చలసాని ఆంజనేయులు కోరారు. 23వ ఉత్తర అమెరికా తెలుగు సంఘం నిర్వహించిన తానా సభలకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పలువురు పాలక వర్గ సభ్యులు హాజరయ్యారు. తానా సభల అనంతరం అమెరికాలోని వర్జీనియా, రాలీ, హూస్టన్, డల్లాస్, అట్లాంటా, ఆస్టిన్, డెన్వర్‌లలో పర్యటించిన సందర్భంగా ఆంజనేయులుతో పలువురు ప్రవాసాంధ్రులు సమావేశమయ్యారు. గ్రామాల్లో పాడి రంగం అభివృద్ధికి, నూతన డెయిరీల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టాలని కోరారు. పలువురు ప్రవాసాంధ్రులు తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ పెట్టుబడులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాడి రంగంలో అభివృద్ధికి ప్రవాసాంధ్రుల పెట్టుబడుల వ్యవహారాలను తానా నూతన ట్రెజరర్‌గా ఎన్నికైన రాజా కసుకుర్తి సమన్వయం చేస్తున్నారని ఆంజనేయులు పేర్కొన్నారు. తానా నూతన కార్యవర్గానికి ఎన్నికైన కృష్ణా జిల్లా వాసి నిరంజన్ శృంగవరపు, ట్రెజరర్ రాజా కసుకుర్తి, ప్రస్తుత కార్యనిర్వాహక కార్యవర్గ ఉపాధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా కార్యవర్గ సభ్యుడు వెంకట్ అవిరినేనికి కృష్ణా మిల్క్ యూనియన్ తరుపున అభినందనలు తెలిపారు. అమెరికా పర్యటనలో యూనియన్ పాలక వర్గ సభ్యులు చలసాని చక్రపాణి పాల్గొనగా, ప్రవాసాంధ్రులు బొట్టు వంశీ, సతీష్ వెల్లంకి పర్యవేక్షించారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): మద్యం మత్తులో భార్యతో గొడవపడి ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ఎస్ఎన్‌పురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యలపర్తి బిచ్చాలు(27) చెక్క పనులు, ఫంక్షన్‌లకు డెకరేషన్‌లు చేస్తూ భార్య ఎస్తేరు, ఇద్దరు పిల్లలతో కలిసి పూర్ణానందంపేట మెయిన్‌రోడ్డులో నివాసముంటున్నారు. శుక్రవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో పాయకాపురంలోని వారి బంధువులు చనిపోయినట్లు తెలియడంతో భార్య ఎస్తేరు, పిల్లలను తీసుకుని వెళ్తుండగా భర్త తాను కూడా వస్తాననడంతో మద్యం తాగి ఉన్నావని, వద్దు అని చెప్పడంతో గొడవపడ్డాడు. అనంతరం భార్య పిల్లలను తీసుకుని వెళ్లిపోయింది. రాత్రి 11.30 గంటల సమయంలో బిచ్చాలు తమ ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ ఉండగా అతని తల్లి చూసి చుట్టుపక్కల వారి సాయంతో కిందికి దించి ఆటోలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. దీనిపై ఎస్తేరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గతంలో కూడా చనిపోతానంటూ పలుమార్లు బ్లేడుతో చేతులు కోసుకున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యుత్ షాక్ ఘటనపై కేసు

కంకిపాడు: విద్యార్థినులకు విద్యుత్ షాక్ ఇచ్చిన ఘటనపై కాంట్రాక్టర్, సంబంధిత హెల్పర్‌లపై కంకిపాడు పోలీసుస్టేషన్‌లో శుక్రవారం అర్ధరాత్రి కేసు నమోదైంది. అదనపు ఎస్ఐ జె.లక్ష్మి తెలిపిన కథనం మేరకు.. మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో విద్యుద్దీకరణ పనులు చేస్తున్న హెల్పర్ ఎం.సూరిబాబు ఈనెల 13న ముగ్గురు పదో తరగతి విద్యార్థినులకు విద్యుత్ షాక్ ఇచ్చాడు. ఈ ఘటనలో ఓ బాలిక అస్వస్థతకు గురికావటంతో హెచ్ఎం, ఉపాధ్యాయులు వైద్యం అందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ విజయశేఖర్, హెల్పర్ ఎం.సూరిబాబుపై హెచ్ఎం బాణావత్ పద్మావతిబాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కాంట్రాక్టరు, హెల్పర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్ఐ లక్ష్మి తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR SALE

■ ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజ్ నందు 2014 మోడల్ టాటా మార్కోపోలో 2 బస్సులు అమ్మకమునకు కలవు. ✆ 93902 73027

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్. 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ నిమ్రా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ (నిమ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ) నిమ్రా నగర్, జూపూడి, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఈ కోర్సులు ప్రారంభించినాము. DMLT/DECG/ DCARDIO / DRGA / DOA / DOM / DANS / DREST / DMST కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q: ఇంటర్ పాస్. కాల వ్యవధి 2సం.లు. జగనన్న విద్యా దీవెనతో పూర్తిగా ఉచితం. కొద్ది సీట్లు కలవు. మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌లో పైన తెలిపిన చిరునామాకు రాగలరు. ✆ 9010349334, 9441250210

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transcripts Career Guidance / Counseling, Job Opportunities, Etc. Ph : 93475 82708

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర: VJA. ✆ 92900 05677, 74165 35749

■ Laxmi Home Tuitions NEET/ IIT - JEE (All Subjects) CBSE/ ICSE/ State UKG -10th Class (All Subjects) Cell: 8374597237, 8328097237

PARAMEDICAL

■ పారామెడికల్: Diploma in Medical Laboratory Technology, Diploma in Medical Imaging Technology, Diploma in Cath Lab Technology, Diploma in Operation Theater Technology, Diploma in Anaesthesia Technology, Inter, MLT, Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, VJA. Dr. T. రామకృష్ణ. ✆ 98482 42880.

SPOKEN HINDI/ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 days. 100% Guarantee for all ages. Free Demo. Cont : ✆ 98495 42456

REAL ESTATE

■ అంబాపురం, విజయవాడ రూరల్, జక్కంపూడి, పి. నైనవరం మరియు పైడూరుపాడులో పొలం అమ్మదలచిన వారు సంప్రదించగలరు. ✆ 9912602024

■ గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, కాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, ok సిటీ, మెగా సిటీ, రాజధానిలో ప్లాట్స్, పొలాలు కోసం సంప్ర: 8639001165, 9849473838

FLAT FOR SALE

■ VJA కానూరు కల్పనానగర్‌లో ఏపీ సిఆర్‌డిఏ అప్రూవ్ 10 ఫ్లాట్స్ 2 BHK, మొత్తంగా లేదా విడివిడిగా గాని అమ్మకమునకు కలవు. ✆ 98668 82470, 79892 62087

■ 3 BHK 1376 Sft. E/F, ఫ్లాట్ 303 అమ్మకం. @ శ్రీ నిలయ రెసిడెన్సీ న్యూ P&T పోస్టల్ కాలనీ, పడమర వీధి 2వ లైన్, పంట కాలువ రోడ్, పటమట, VIJ ✆ 98665 64343

■ VJA మధురానగర్ మున్సిపల్ పార్క్ ప్రక్కన 3 BHK సూపర్ లగ్జరీ ఫ్లాట్స్ న్యూ కన్‌స్ట్రక్షన్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. ✆ 90305 06249

■ గొల్లపూడి సాయిపురం కాలనీ వెంకయ్య స్వామి గుడి దగ్గర ఫ్లోర్‌కి ఒక్కటి చొప్పున నిర్మించిన న్యూ 3 BHK Flat అమ్మకం. ఫోన్ : 99498 84401, 99591 42980

■ విజయవాడ కృష్ణలంక, బాలాజీనగర్, బాలాజీ టవర్స్ నందు 2 BHK ఫ్లాట్ నెం. 103, కార్ పార్కింగ్‌తో సహా 36 లక్షలకే అమ్మకం. వెంటనే సంప్ర: 9182979929

■ Flat For Sale. కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న 3 BHK Flat మురళీనగర్‌లో అమ్మకానికి కలదు. No Pre-EMI Till Handover the Flat . ఫోన్ : 95051 02969

■ విజయవాడ సత్యనారాయణపురం శ్రీనగర్ కాలనీ ఫస్ట్ లైన్‌లో గల బాలాజీ రెసిడెన్సీ నందు నార్త్ ఫేసింగ్ 2 B/R Flat అమ్మబడును. ఫోన్ : 98853 03114, 81067 03114

■ Deluxe 3 BHK/3 Bath/3, Balconies Apartment for Resale in Labbipet, Brindvan Colony, Near Greenlands function hall, 2 bedrooms have AC. Contact: 8885490620

■ విజయవాడ దగ్గర, వణుకూరులో W/F, ఫుల్లీ ఫర్నిష్డ్ 2BHK (1225 Sft.) Flat అమ్మకం Lift, జనరేటర్, Car పార్కింగ్, సెక్యూరిటీ etc. ఫోన్ : 9502515895

■ గన్నవరం St. JOHN'S స్కూలు దగ్గర శ్రీనగర్ కాలనీలో భాను ఎంపైర్ రెడి టూ ఆక్యుపై 2BHK, 3BHK (Plots) అమ్మకానికి కలవు. 9848147485.

■ ప్రసాదంపాడు BMPS రోడ్డు (రవీంద్ర భారతి స్కూల్ రోడ్డు) సాయికృష్ణ రెసిడెన్సీ I లో 3rd Floor ఫ్లాట్ నెం. SFI తూర్పు ఫేస్ 2BHK (1000 Sft) ఫ్లాట్ & కారు పార్కింగ్ (100 Sft)తో అమ్మకమునకు కలదు. సెల్ నెం. 9393327621.

HOUSE FOR SALE

■ విజయవాడలో రూ. కోటి - కోటిన్నరలో క్రొత్త బిల్డింగ్స్, క్రొత్త 2 & 3 BHK ఫ్లాట్స్ మున్నగు బిల్డింగ్స్ వద్ద రోజుకి 8 వేలు అద్దె వచ్చు బిల్డింగ్‌తో కలిపి 25 సెంట్ల ల్యాండ్ అమ్మకం. ✆ 9346207177

■ పామర్రు మెయిన్‌రోడ్‌లో 250 చ॥గ॥లో నిర్మించిన 20 వేల అద్దె వచ్చు 5 పోర్షన్లగల ఇల్లు అమ్మకానికి కలదు. Fully Renewed. ✆ 70755 56528

■ విజయవాడ యలమంచిపదరు కట్టమీద శ్రీనగర్ కాలనీలో తూర్పుఫేస్ 73 చ॥గ॥ స్థలంలో G+1 హౌస్ (24 ఫీట్‌రోడ్) అమ్మకంనకు కలదు. ఫోన్ : 92905 05123, 78428 25835

■ G+1 ఇండిపెండెంట్ ఇళ్లు బెంజ్ సర్కిల్‌కు కేవలం 6 కి.మీ. దూరంలో పెదపులిపాక గ్రామము నందు 40' వెడల్పైన రోడ్డు గల CRDA అప్రూవ్డ్ లే అవుట్‌లో గేటెడ్ కమ్యూనిటీలో కలవు. ప్రారంభ ధర 75 లక్షలు. ఫోన్ : 90945 63456

■ 3 BHK, Individual House, 299 Sq.yds 1700 Sq feet, East Facing, Plot No.69, Golden Home's Edupugallu. Cont : 70323 77070, Mikkilineni Srinivasa Rao, HYD.

■ 1800 చ॥గ॥లు చుట్టూ కాంపౌండ్ వాల్, తోట మరియు ఇల్లుతో వారధి వద్ద విజయవాడ క్లబ్ దగ్గరలో అమ్మకమునకు కలదు. సంప్ర: 8309738099, 9899445678

BUILDING FOR SALE

■ అయోధ్యనగర్ మెయిన్‌రోడ్డు తూర్పు ఉత్తరం కార్నర్ 160 గజములు 80,000 వరకు రెంటు వచ్చు కమర్షియల్ అండ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ వెంటనే అమ్మకమునకు కలదు ✆ 92900 03169, 92481 99299

AGRI LAND FOR SALE

■ బాపట్ల జిల్లా, కొల్లిపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యస్‌-61సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 99891 57441.

PLOTS FOR SALE

■ మధురానగర్ ప్లై ఓవర్ సమీపంలో గద్దె వెంకట్రామయ్య నగర్‌లోని రావు బుచ్చయ్య కాలనీ దగ్గర 33౹ x 60౹ కొలతలు, చుట్టూ అపార్ట్‌మెంట్స్ మధ్య 220 చ॥గ॥ పడమర ఫేసింగ్ స్థలం అమ్మకం. ✆ 80749 61313

■ విజయవాడ దగ్గర పెనమలూరు పోరంకి బోడవరం రోడ్‌లో సూర్యచంద్ర ఎన్‌క్లేవ్ ప్రక్కన 2698 చ॥గ॥ అమ్మకానికి కలవు. సంప్ర: ✆ 98482 38688

■ కమర్షియల్ & అపార్ట్‌మెంట్లకు ప్లాట్లు సేల్‌కు బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, కామినేని, ఆయుష్ హాస్పిటల్స్ ఏరియాల్లో, సూర్యారావుపేట, భవానీపురం, కంకిపాడు ఇన్నర్‌రింగ్ రోడ్డులో ✆ 8332996699

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ భాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ల ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 96031 45395

■ గోసాలలో సెంటు 4,50,000/-, వణుకూరులో 20 సెంట్ల ప్లాట్, సెంటు 2,50,000/-, వణుకూరులో కమర్షియల్ ప్లాట్‌లు కలవు. ఫోన్ : 93921 20399

■ విజయవాడ రామవరప్పాడు, నున్న, కంకిపాడు, మచిలీపట్నం పోర్ట్ ప్రాంతాల్లో అద్భుతమైన లే అవుట్ ప్లాట్లు కొరకు. ఫోన్ : 92939 51718

■ మిని బైపాస్ రోడ్, బెజవాడ గోపాల్ రెడ్డి, సర్కిల్ కంచిపురం వరమహాలక్ష్మి శిల్క్స్ వెనుక స్థలం అమ్మబడును. సంప్ర: 9676472472

■ VJA సిటీ రామవరప్పాడు రింగ్ అప్రూవ్ లేఔట్ విల్లాస్ ఓపెన్ ప్లాట్స్ (100మీ॥లో నోవాటెల్ స్కూల్స్, హాస్పిటల్స్) ఆఫర్ రేట్ చ॥గ॥ 24వేలు, 28వేలు, బ్యాంక్ లోన్ చ॥గ॥ 20 వేలు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 7989800789

PROPERTY FOR SALE

■ విజయవాడ, సీతారాంపురం, విశాలాంధ్ర రోడ్డులో, సూర్యా హైట్స్ ప్రక్కన, 474 చ॥గ॥లో నిర్మించిన G+1 (ఫ్లింత్ 7000 S.Ft) కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 97052 55605

TO-LET

■ మహానాడు రోడ్డులో, బృందావన్ Apts నందు E/F, 3 BHK డీలక్స్ ఫ్లాట్, 2000 Sft, 1st ఫ్లోర్, సెమి ఫర్నిష్డ్, బాల్కానీలు-3, కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. Ph: 99087 35363

■ TO-LET విజయవాడ లబ్బీపేట గేట్వే హోటల్ ఎదురుగా డింపుల్ బార్ పక్క నందులో 400 S.Ft గల గ్రౌండ్ ఫ్లోర్ షాపులు-2 & గవర్నరుపేట పాత ఆంధ్రా హాస్పిటల్ ప్రక్కన CVR కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్లో 400 S.Ft గల షాపు ఆఫీసులకు/షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 91774 42345

■ అశోక్ నగర్, బందరు రోడ్ నుండి 2వ బిట్ 3 BHK ఇండిపెండెంట్ హౌస్ ఫుల్లీఫర్నిష్డ్ 2 కార్ల పార్కింగ్ సౌ॥లతో ఆఫీసులకు, రెసిడెన్సీలకు అద్దెకు కలదు. 9493120781

TO-LET COMMERCIAL

■ 150 Sq. Ft. with Shutters Shop for rent at rich residential area Bhavanipuram, Vijayawada-12. Suitable to Medical Shop/Clinic/ATM/Botique/Kirana / Fancy / Cloth Shop. Contact: 86600 38025

■ 1100 Sft (Part/Full) Ground Floor, east facing for Showrooms, Offices, Godowns etc., Opp: PVP Out Gate, Mogalrajpuram, VJA. ✆ 92480 44455 / 56

BUILDING & CONSTRUCTIONS

■ సూర్య కన్‌స్ట్రక్షన్స్:- ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, మెటీరియల్ కాంట్రాక్టు మరియు డెవలప్‌మెంట్ పద్ధతిపై నిర్మాణము చేయబడును. సంప్రదించండి ✆ 94402 42092

SERVICES

BUSINESS OFFER

■ S.Foundationకంపెనీకిప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో జీనీ అర్హతను కల్గి మంచి నైపుణ్యం కలిగిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168

■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన కంపెనీ కొరకు బిజినెస్ పార్టనర్స్ & ఇన్వెస్టర్స్ (పెట్టుబడి దారులు) కావలెను. రమ్య : 8143614379

MARRIAGE SERVICES

■ మాల క్రైస్తవ, హిందూ వివాహ పరిచయ వేదిక 16-07-2023 సా. 5 నుండి రా. 8 గం. వరకు, రోటరీ హాల్, ESI హాస్పిటల్ రోడ్డు, గుణదల, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 94412 41468

వధువు కావలెను

■ డైరెక్ట్, కుల, కట్న పట్టింపు లేదు. B.Tech, 45y, 5'-9". జాబ్ చేస్తున్న ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్స్ 50 సం॥లలోపు 1,2వ వధువు కావలెను ✆ 95533 54288

■ కాపు, 32, విజయవాడలో సొంతఇల్లు, సొంత బిజినెస్ కల్గి నెలకు 50 వేల రూ॥ సంపాదన కలిగిన రెండవ మ్యారేజ్ వరునికి చదువుకున్న కులాన్ని ప్రసక్తి లేని వధువు కావలెను. 94412 75534

PEST CONTROL

■ సింగ్‌ప్రియ పెస్ట్‌కంట్రోల్: ఇళ్ళకు, అపార్ట్‌మెంట్స్‌కు, ఆఫీసులకు మరకలు పడని, వాసన లేని చెదల మందు కొట్టబడును. ✆ 91773 53399, 77026 07150

WANTED

■ DTP ఆపరేటర్ (Male) విజయవాడలో ప్రముఖ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయుటకు అనుభవం గలవారు కావలెను. మంచి జీతం. ✆ 94914 97999

■ Wanted Teachers to teach ICSE Physics for High School Contact Seventh-Day School Vijayawada. ✆ 98495 10969

■ Wanted for 3 EV Auto Driver, Cleaner, Sales Rep., Accountant, Manager for Auto Show Room at Ind Estate, VJA. ✆ 93921 02274

■ నాగాయలంక: మిహాస్ మోటార్స్ హోండా షోరూం నందు అనుభవం గల సేల్స్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 83748 32436, 88859 60888

■ Wanted Teachers for class 6th to 10th Telugu, Hindi, Maths and Science. Contact: Jai Kisan EM School, One Town, Vijayawada-1. ✆ 93928 93299, 92900 09111

■ శక్తిమాన్ రొటోవేటర్స్ కంపెనీకి ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్-2, 30 సం॥ లోపు వారు కావలెను. Qul: ITI/పాలిటెక్నిక్. సంప్ర: ✆ 99897 71188, 99897 71199

■ బ్యాంకు అనుబంధ సంస్థ నందు పనిచేయుటకు ఫ్రెషర్స్, DRA ఉన్న కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. సంప్రదించండి ✆ 93927 34733 / 73061 58710

■ ఎలక్ట్రికల్ & టెలికం టవర్స్ వర్క్ చేయుటకు 7th-డిగ్రీ, ITI చదివినవారు & బొలెరో వాహన డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి ✆ 63041 22991

■ ప్రముఖ సంస్థలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, మంచి జీతం, No Age Limit. ప్రదేశం: సింగ్‌నగర్ దగ్గర దేవినగర్ మరియు పోరంకి. ✆ 94925 68685

■ Wanted well qualified Principal and Teachers for all Subjects and Basement for rent. Cont: AL-Kareem E.M. School. Cell: 84658 34458

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను, వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ Job Openings: Female Tele Callers for reputed Coaching Center. Part Time / Full Time. Decent Salary and Incentives. Contact: 9490457761

■ ప్రముఖ ఫైనాన్షియల్ sectorలో పని చేయుటకు Age: 40+ / Retire వారు కావలెను. అర్హత: Degree, Part time Job 27K. Ph: 79819 36043

■ వాచ్‌మెన్ కావలెను - విజయవాడ, పాత రాజరాజేశ్వరిపేట, J.P అపార్ట్‌మెంట్స్, A.బ్లాక్, వసతి సౌకర్యం కల్పించబడును. సంప్రదించండి ✆ 99480 48493, 94947 57708

■ పుష్ప హోటల్ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ 13,000/-, Day and Night Duty available. Age 50 below. ✆ 97034 65118

■ కృష్ణవెన్నెల మహిళా సొసైటీ నందిగామ CBO సంస్థలో ORWగా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత : కమ్యూనిటీకి 10th Class, పాస్ కమ్యూనిటీ డిగ్రీ, చివరితేదీ : 19-7-23 ✆ 93985 81299

■ గుంటూరులో ప్రముఖ కంపెనీలో టాలీ, కంప్యూటర్‌లో అనుభవం కలిగిన రాడ్స్ అకౌంటెంట్, 100 మందిని మెయింటెన్ చేయగలిగిన హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 94400 33532

■ గుంటూరులో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 7 సం॥ అనుభవం ఉన్న ట్రాన్స్‌పోర్టు సూపర్‌వైజర్ కావలెను వారికి మంచి డ్రైవర్ బ్యాంక్ ఉండాలి. ✆ 97033 33447

■ Global Colabetter's కంపెనీలో పనిచేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. జీతం: 12,000-18,000/- రూం ఫ్రీ. సంప్ర॥ ✆ 93989 38378

■ హాస్పిటల్ స్టాఫ్ నర్సులు (GNM), ఫార్మాసిస్టులు (B.Pharmacy), హాస్పిటల్ PRO & మేనేజర్ కావలెను. హసిని హాస్పిటల్, కొత్త వంతెన బస్‌స్టాప్, VJA. ✆ 91829 39446, 92484 46690

■ స్టాఫ్ నర్స్ ANM, GNM B.Sc., నర్సింగ్ కావలెను. శాలరీ: 7,000-12,000/- (నాన్ కోవిడ్) విక్రమ్ గ్యాస్ట్రో ఎండిరాలజీ & సర్జరీ హాస్పిటల్, పటమట, VJA ✆ 88855 61231

■ లేడీ టెలీకాలర్స్ కావలెను. Qly: Inter, Any Degree, Fixed Salary + Incentives, Training Placement Office, Moghalrajapuram. ✆ 6305774994, 9493341271.

■ ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కంపెనీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ మరియు Tally వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. Qul: Inter / Any Degree. ✆ 91333 55674.

■ స్త్రీ/పు టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఏజంట్స్, ఎగ్జిక్యూటివ్స్ రూ. 10,000 నుండి 50,000 వరకు సంపాదించండి. ఆరోగ్యంతో ఉన్న స్త్రీ పనిచేసే స్త్రీ కావలెను ✆ 94401 57931

■ Wanted Mother Teachers for L.K.G. 6th to 10th Class (E.M.) English, Maths, P.S. Teachers wanted. Contact: 94405 34924

■ Sales Promoters & Marketing Executives ప్రముఖ FMCG కంపెనీకి కావలెను. ✆ 78428 35324, Speed Home Products, www.rasrin.com

■ VJA చిట్టినగర్‌లోని లేడీస్ టైలర్ షాప్ నందు లేడీస్ టైలర్స్ (డిజైన్ బ్లౌజెస్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్, మోహంది పెట్టుటకు) కావలెను ✆ 9963453635, 8106391454

■ బరస్ షాపులో ఆఫీసు మేనేజ్‌మెంట్ చేస్తూ, టాలీ A/c లో బిల్లులు తీయుటకు అనుభవం ఉన్న (ఆడ/మగ) వారు కావలెను. * కాటాలు మురాజాళ్ళతో వేయుంచుటకు గుమాస్తా కావలెను. సంప్ర ✆ 98853 06444

■ విజయవాడ, అయోధ్యనగర్, చేయూత మానసిక దివ్యాంగుల శిక్షణా సంస్థకు B.Ed-MR, D.Ed-MR టీచర్లు, ఆయాలు, స్పీచ్‌థెరపిస్టులు కావలెను. స్త్రీలకు పరిమితం. ✆ 94404 21781

■ Req. Teachers: H.C.: Biology (EM); Physics (EM, TM); English (6th to 10th); P.E.T & Com. Tea. Attend immly. with Re. & Org. Certs. St. Pauls School, N.L.Kunta, Glpd, VJA-1. ✆ 83090 54018, 91828 28763

■ వెస్ట్ ఇబ్రహీంపట్నం BPCL కంపెనీ పెట్రోల్ బంక్ నందు పని చేయుటకు Male / Female కావలెను. శాలరీ: Rs. 13,100/- + PF + ESI కలదు. (8 గంటల డ్యూటీ) ✆ 63014 31078

■ Wanted Telecaller with fluency in English & Telugu to work at Pamarru. Female Graduates can contact immediately on 87129 78323

■ Online Work from Home Earn Supplemental Income Looking for Young & Dynamic People. Training & Support Provided. Contact: 81062 82856

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కోసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383

■ Wanted Service Engineer / Technician for Ashok Leyland Industrial Engine Delar, Salary from 12,000 to 15000, TA DA Extra, Experience will be considered. Contact: 8499017199, 9346004721

■ యూరప్‌లో అందరికి జాబ్స్ అన్ని రకాల పనులు ఉద్యోగాలు కలవు. ఆడ మరియు మగవారికి, వయస్సు 20-50, 10th పాస్/ ఫెయిల్, అడ్వాన్స్ కట్టక్కరలేదు. అగ్రిమెంట్ ఇవ్వబడును. మీరు యూరప్‌లో పని చెయ్యాలనుకుంటే సంప్ర: 9985432222

■ గృహిణులు (మహిళలు), ఐటీ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ విద్యార్థులు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, పార్ట్ టైం 12 లక్షలు సంవత్సరానికి సంపాదిస్తారు ✆ 88859 99606

■ VJA భవానిపురం, కబేళ, పైపులరోడ్డు నందు అనుభవం గల సెక్యూరిటి గార్డులు ఐ॥ 10, వ॥ 45లోపు హౌ.కీపింగ్ కూడా అర్జెంటుగా కావలెను. డ్యూటి. 12h మంచి జీతం ✆ 9951387899

■ విజయవాడ గురునానక్‌కాలనీలో ప్రారంభమయ్యే Amyra Silver Store నందు పనిచేయుటకు సేల్స్‌మెన్ / ఉమెన్ కావలెను. Qly : ఇంటర్ / డిగ్రీ అర్హత 21 to 30 Y. జీతం 12 to 15 వేలు ESI & PF కలదు. తేది : 17-7-2023 సోమవారం ఉదయం 11 to 2 PM. వెన్యూ రాధామాధవ్ GEV అపార్ట్‌మెంట్స్ బెంజ్ సర్కిల్ విజయవాడ. ✆ 99855 55073

■ Wanted Teachers: Maths (Higher) and Lower (All Subjects). Free food and accommodation and good salary. Cont: 9110557746.

■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 6305444583.

■ ప్రముఖ MNC కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, System Operators, ప్యాకర్స్, పికర్స్, డ్రైవర్స్ హౌస్ కీపింగ్, ఫీల్డ్ ఆఫీసర్స్, Warehouse Incharges కావలెను. Sal: 15k-35k జస్టిఫికేషన్ కాదు. ఫోన్: 8247321748, 7671954016

■ MS కంపెనీ నందు ఇంటి నుండి పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్‌వర్క్స్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ ఫిమేల్, Qly: 10th, జీతం: 16,000 -18,000, Ph: 9948969231, 8008860389

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయు వారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ 79953 74999

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901

■ ప్రముఖ సంస్థకు మాయింట్ల మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.

■ ప్రముఖ కేబుల్ సంస్థ విజయవాడ, నెల్లూరు, వైజాగ్ నందు ఫీల్డ్‌వర్క్స్ చేయుటకు వర్కర్స్ కావలెను.Qul: 9th,10th,ITI,ఇంటర్,Sal:10000/- to 15000/- Ph: 6300950372, 9115456456